నేటి దినపత్రిక సూర్య వార్తకు స్పందన



సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
శుక్రవారం 14 మార్చి 2025 : పేజీలు 8

## జడ్పీహెచ్‌డిసి భూముల్లో

# ఆక్రమణలు తొలగిస్తాం

జడ్.హెచ్.డి.సి భూముల ఆక్రమణపై విచారణ

ఆక్రమణలను పరిశీలించిన అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ సభ్యులు

-ఉన్నతారులకు నివేదిక సమర్పించి చర్యలు తీసుకుంటాం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** విచ్చలవిడిగా ఎస్సీ కార్పొరేషన్ కి సంబంధించి జెడ్ హెచ్ డి సి భూములలో విలువైన భూములు కబ్జాకు గురవుతున్న కథనాన్ని బేరం కుదిరిందా అనే కథనానికి అధికారులు స్పందించారు. గురువారం బోయినపల్లి ప్రాంతం లో ఉన్న జడ్ హెచ్ డి సి భూములను ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనితదీప్తి పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్‌హెచ్‌డిసి భూములలో అక్రమంగా నిర్మిస్తున్న దేవాలయాలను, ఇళ్లను, ఆక్రమించుకున్న భూములను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్.హెచ్.డి.సి భూములను ఆక్రమించి కొందరు అక్రమార్కులు నిర్మాణాలు సాగిస్తూ వాటిని విక్రయించేందుకు సిద్ధమయ్యారని తమ దృష్టికి వచ్చిందని, అందుకే బోయినపల్లి ప్రాంతంలో ఉన్న భూములను పరిశీలించేందుకు వచ్చామని, ఇక్కడ ఆక్రమణలు మిగతా 2లో

## ఓటేసి తప్పు చేశాం...

# ఆదుకోండి..

-సంవత్సరాలు గడుస్తున్నా మా జీవితాలు అంధకారంలోనే,,,

-మీరైనా సహకరించండి సారూ!

-చమర్తి ఎదుట వుల పుత్తూరు ముంపు బాధితుల ఆవేదన,,,



2లో



## అంగరంగ వైభవంగా కనకాద్రమ్మ తిరుణాల

-పోటెత్తిన భక్తులు

-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చాందిని బండ్లు,,,

-మొక్కులు తీర్చుకున్న భక్తులు,,,



పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ పుల్లంపేట మండలం పరిధిలో వెలసిన శ్రీ కనకాద్రమ్మ తిరుణాల అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుండి ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఎన్నో ఏళ్లుగా నిర్వహించే ఈ తిరుణాలకు కంప తిరుణాల అనే పేరు కూడా కలదు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చర్యలు చేపట్టారు. ముందుగా దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భారి కెడ్లు ఏర్పాటు చేసి, దర్శనానికి అనువైన వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. అలాగే ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా అధికారులు గట్టి చర్యలు చేపట్టారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చాందిని బండ్లు**

కనకాద్రమ్మ తిరుణాల సందర్భంగా జాతర సమీపంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, చాందిని బండ్లు భక్తులను విపరీతంగా అలరించాయి. సాయంత్రం పూట గుడిచుట్టూ చాందిని బండ్లు అత్యంత అందంగా అలంకరించి ప్రదక్షణ చేసే సమయంలో భక్తులు పెద్ద ఎత్తున తిలకించి హర్షం వ్యక్తం చేశారు. అలాగే అమ్మవారికి భక్తులు తమ మొక్కులను తీర్చుకొని ప్రసాదా లను నైవేద్యంగా సమర్పించారు.

## ఊరులేని ప్రాంతానికి

# 40 అడుగుల రోడ్డు అవసరమా..?

- రాజకీయ ప్రోద్భలమా లేకా అధికారుల అత్యుత్సాహమా.

-నాడు గుడికి దారి అన్నారు.. నేడు ప్రజల కోరిక అంటా..

- ఎక్కడ ఏ ప్రజలు రోడ్డును కోరారో మరి.



40 అడుగుల మేర హద్దులు పెట్టిన దృశ్యం

**నందలూరు మేజర్ న్యూస్:** మండల రెవెన్యూ అధికారులు తమదైన చేతివాటం ప్రదర్శిస్తున్నారు నందలూరు మండలంలో ని పాటూరు గ్రామపంచాయతీలోగల ఎర్రిపాపయ్యగారి పల్లి హరిజనవాడ కు చెందిన సిద్దారపు పాలకొండయ్య కి చెందిన సర్వే నెంబరు 1054లో గల 1.30 ఎకరాల భూమి ఉందని అందులో కొంత కలుపుకొని సుమారు 40 అడుగులరోడ్డు నిర్మాణం చేయాల ని బుధవారం సాయం కాలం మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కలిసి వచ్చి హుటాహుటిన హద్దులు ఏర్పాటు చేసే వెళ్లారు. హద్దులుఏర్పాటు విషయం పక్కన ఉన్న పాలకొండయ్యకు చెప్పగా అతను ఆరోగ్యరీత్యా రాలేనని రెండు రోజులు ఆగి వస్తాను అనగా దాన్ని కూడా లెక్కలోనికి తీసుకోకుండా హద్దులు వేయడం ఏమిటో రెవెన్యూ అధికారులు చురుగ్గా పనిచేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఈ రహదారి మొదట ఆలయ మిగతా 2లో

## ఓటేసి తప్పు చేశాం,,, ఆదుకోండి ,,



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** మమల్ని ముంచిన గత ప్రభుత్వం వారికి ఓటు వేసి తప్పుచేసాం,నట్టేట మునిగిపోయాం ఆదుకోండి సారూ అంటూ పుల పుత్తూరు అన్నమయ్య డ్యాం ముంపు బాధితులు రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో ముంపు బాధితులు పార్లమెంట్ అధ్యక్షునితో తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ ప్రాంతంలో తాము ఎంతో నమ్మకంతో ఓట్లు వేసిన వారు తను నట్టేట ముంచారని, వారిని నమ్మినందుకు ఇప్పటికీ అంధకారంలో మగ్గుతూ, గుడారాలలో కాపురం ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని, పెద్ద పెద్ద భవనాలలో వారు హాయిగా జీవిస్తుంటే వారికి ఓటు వేసినందుకు తాము పురుగులతో సావాసం చేస్తున్నామని, డ్యామ్ తెగిపోయి తమ ఊర్లో మునిగిపోయి ఏళ్లు గడుస్తున్న ఇప్పటికీ తమ జీవితాలు మారలేదని దయవుంచి తమకు గూడు, నీరు, కరెంటు సౌకర్యాలు కల్పించి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని వారు కోరారు.

**వరద బాధితుల గోడు వింటే మనసు చలించిపోతుంది : చమర్తి**

అన్నమయ్య డ్యాం వరద బాధితుల గోడు వింటే మనసు చెలించి పోతుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. ముంచే వారికి ఓటు వేశారనీ, జీవితాలు మారాలంటే మంచి వారికి ఓటు వెయ్యాలనీ,ఇన్ని రోజులు మీ ఓటుతో అధికారం చెలాయించిన వారు మీకు ఏమీ చేసారనీ ఆయన ప్రశ్నించారు.ఆలోచించండి టీడీపి తోనే బాధితులకు న్యాయం జరుగుతుంది,అన్నమయ్య డ్యామ్ బాధితులకు అన్ని వసతులు కల్పిస్తాం, నేటికీ గుడారాలలోనే బాధితులు ఉండడం బాధాకరం, ఇప్పటికైనా మీ జీవితాల మీద దెబ్బకొట్టిన వారికి బుద్ధి చెప్పండి,మంచి చేస్తాం,ఈసారి అయినా టిడిపికి మద్దతు ఇవ్వండి, ఓటు అనే ఆయుధంతో మీ జీవితాలు మార్చుకోండనీ పిలుపునిచ్చారు. మాయగాళ్లను నమ్మితే మీ జీవితాలు మారవు,వారికేమో భారీ భవంతులు,మీరు ఏమో గుడారాలలో ఉండాలా ,ప్రతి పేదవాడు బాగుపడాలి అన్నదే టిడిపి లక్ష్యం,మీ సమస్యల పరిష్కారం నా బాధ్యత అని భరోసా ఇచ్చారు.త్వరలో వరద బాధితుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం వేగంగా చర్యలు చేపడతామని పులపుత్తూరు వరద బాధితులకు తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, మల్లికార్జున రాజు, దివాకర్ రాజు, సుబ్రహ్మణ్యం రాజు, కొండ శనివాసులు, శివకుమార్ రాజు, ఎస్సీ నాయకులు చిన్నయ్య , చంద్ర, సాంబయ్య, అవసాని చిన్నయ్య, వసంతమ్మ, వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగిస్తాం



(మొదటి పేజీ తరువాయి)నిజమైనదని తమ కళ్ళ ముందు కనపడుతున్నాయని, అందుకే సమగ్ర విచారణ జరిపి, ఎస్సీ కార్పొరేషన్ కి సంబంధించిన జడ్‌హెచ్‌డిసి భూములకు హద్దులు నిర్ణయించి వాటికి హద్దులు ఏర్పాటు చేయాలని రెవెన్యూ శాఖను కోరామని వారు తెలియజేశారు. అతి త్వం`లోనే ఇందుకు సంబంధించి అన్ని వివరా లను జిల్లా కలెక్టర్కు నివేదించి గట్టి చర్యలు తీసుకుని జడ్‌హెచ్‌డిసి భూములను కాపాడుతామని తెలియజేశారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ కి సంబంధించి స్థలాలు పొందిన నిరుపేద ఎస్సీలకు కూడా న్యాయం చేస్తామని వారు తెలియజేశారు.

## ఊరులేని ప్రాంతానికి 40 అడుగుల రోడ్డు అవసరమా..?


రోడ్డు లేదు అన్న చోట ఉన్న 14 అడుగులు మెటల్ రోడ్డు

(మొదటి పేజీ తరువాయి)వెళ్లే భక్తుల సౌకర్యార్థం అవసరం అన్నారు. నేడు పి జి ఆర్ ఎస్ లో ఆ ప్రాంత ప్రజలు సౌకర్యాల కోసం రోడ్డు వేస్తున్నామని రెవెన్యూ అధికారులు అనడం విడ్డూరంగా ఉంది. హరిజనవాడ దాటితే అక్కడ ఎటువంటి గ్రామాలు లేవు ఉన్నది పొలాలు, ఆలయం తప్ప. ఈ మధ్యకాలంలో అక్కడ ఒక ప్రైవేట్ పాఠశాల ఏర్పడింది దాని పక్కన రియల్ ఎస్టేట్ ప్లాట్లను వేశారు. స్కూల్ కి వెళ్లడానికి 14 అడుగుల రోడ్డు సరిపోతుంది అలాగే మండలంలో ఎక్కడ ఏ గ్రామంలో 40 అడుగుల రోడ్డు ఇంతవరకు చూసి ఎరుగము అని ఇక్కడ కొన్ని ఏళ్లుగా నివసిస్తున్న వారు అంటున్నారు. ఎవరి ప్రోత్బలంతో అధికారులు 40 అడుగుల రోడ్డు వేసేందుకు హద్దులు ఏర్పాటు చేసి వెళ్లారు అర్థం కాక ముక్కును వేలేసుకుంటున్న పరిస్థితి. ఆలయానికి వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్ల మేర 40 అడుగుల రోడ్డు వేయగలరా.? అదే చుట్టుపక్కల ఉన్న పొలాల్లోనికి వెళ్లాలంటే 40 అడుగుల రోడ్డు అవసర మా.? ఇన్ని రోజులు ఉన్న రోడ్డులోనే వెళుతున్న వారికి కొత్తగా ఇంత పెద్ద రోడ్డు వేయమని ప్రజా సౌకర్యార్థం వేయాలని అర్జీఇచ్చారని మండల తాసిల్దార్ చెప్పడం గమ్మార్హం. హరిజనవాడలో నివసిస్తున్న ప్రజలు 40 అడుగుల రోడ్డు పూర్తిగా కాసులు గుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వరకు వేస్తే అందరికీ ఆమోదంగా ఉంటుందని లేనిపక్షంలో ఒప్పుకుంటే ప్రసక్తేలేదని అంటున్నారు. ఈ మధ్యకాలంలో ఇక్కడ స్కూళ్లను ఏర్పాటు చేశారు మరియు రియల్ ఎస్టేట్ చేసే వారికోసం గుడి పేరు పొలం పేరు చెప్పి రోడ్లను వేస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదని వారు తెగేసి చెప్తున్నారు.

**తహసిల్దార్ వివరణ కోరగా:** ఆ ప్రాంతంలో రహదారి లేదని మాకు అర్జీ రావడంతో మా సర్వేయర్ ద్వారా ప్రాంతాన్ని పరిశీలించమని కోరాను. అక్కడ రోడ్డు ఉందని మా సర్వేయర్ ద్వారా తెలిసింది అందులో ఉన్న రోడ్డుని యధావిధిగా కొనసాగించడమా లేదా ఆ రోడ్డుపైన కాంక్రీట్ ద్వారా రోడ్డు వేయడమా అన్నది నేను రెండు మూడు రోజుల్లో పరిశీలించి పూర్తి వివరాలు తెలియజేస్తామని తహసిల్దార్ తెలియజేశారు.

# బెటాలియన్ వద్ద చలివేంద్రం ఏర్పాటు



**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండలంలోని 11వ బెటాలియన్ వద్ద గురువారం కమాండెంట్ కె.ఆనంద రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 11వ బెటాలియన్ కమాండెంట్ కె. ఆనంద రెడ్డి హాజరై ఈ కార్యక్రమంను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ యొక్క చలివేంద్రాన్ని బెటాలియన్ ఏజి-%×××% గేట్ కు బయటి వైపున మెయిన్ రోడ్ కు ప్రక్కన ప్రయాణికుల దాహార్తిని తీర్చుకొనుట కొరకు ఈ యొక్క చలివేంద్రం ఏర్పాటుకు అసిస్టెంట్ కమాండెంట్ పి.యెన్.డి ప్రసాద్ సొంత నిధులతో ఏర్పాటు చేశారు. కమాండెంట్ మాట్లాడుతూ ఎండ తీవ్రత వలన ప్రజల సౌకర్యం నిమిత్తం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ డి.నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్స్ పి.యెన్.డి ప్రసాద్, ఎమ్. థియోఫిలాస్ మరియు కె. వెంకట రెడ్డి, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు, ఏఆర్ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## అతికారి కృష్ణ ఆధ్వర్యంలో చలో పిఠాపురం



**సిద్ధవటం మేజర్ న్యూస్:** పిఠాపురంలో శుక్రవారం జరగబోయే ఆవిర్భావ సభకు రాజంపేట పార్లమెంటు సమన్వయ కర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో పార్లమెంటు పరిధిలో 6 నియోజక వర్గాల నుండి 50 బస్సులు 200 కార్లతో 2000 మందితో కలిసి సిద్ధవటం మీదుగా పిఠాపురానికి కార్యకర్తలు బయలుదేరారు. పిఠాపురానికి వెళ్తున్న వారికి అతికారి కృష్ణ ఆధ్వర్యంలో ఆయన అనుచరులు భోజన ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా బీగాల సుబ్రమణ్యం మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ కోసం మేము నిరంతరం కష్టపడుతుంటామని ఈ 12వ ఆవిర్భావ దినోత్సవం పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హెూదాలో జరుపుకునే దినోత్సవమని ఆవిర్భావ దినోత్సవం విజయవంతం కావాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు, వీర మహిళలు బయలుదేరి వెళ్లారు.

## నిర్మాణం కొరకు ఇస్తున్న రూ.1.80 లక్షలకు మరింత అదనపు సాయం : ఎం.డి.ఓ వరప్రసాద్

**రాజంపేట మేజర్ న్యూస్:** ప్రస్తుతం ఇంటినిర్మాణం కొరకు ఇస్తున్న 1.80 లక్షలకు మరింత అదనపు సాయం అందించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందని రాజంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరప్రసాద్ అన్నారు. ఆయన రాజంపేటలో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇస్తున్న ఆర్థిక సాయంకు అధనముగా 75 వేలు, రూ.50 వేలు మంజూరుకు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. గృహనిర్మాణ లబ్దిదారులు అందరు ఈ సదావకాశాన్ని వినియోగించుకునేలా లబ్ధిదారులకు సమాచారం ఇచ్చి ఇళ్ళ నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని హెూసింగ్ మరియు పంచాయతీ కార్యదర్శులను ఇంజనీరింగ్ సిబ్బందిని ఆయన కోరారు.








# విద్యార్థులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### -డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఇఓ శివప్రసాద్ రెడ్డి కోరారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు మార్గాన ఉన్న అర్చన కళాశాల నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు నిర్వహిస్తున్న పెట్రోల్ లీడర్ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం మధ్యాహ్నం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ పొందిన విద్యార్థులకు శారీరిక దారుఢ్యంతో పాటు దేశభక్తి, సేవాభావం అలబడు తుందన్నారు. ఈ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నిజాయితీ, సుగుణ శీలత, ధైర్య సాహసాలు, సేవాగుణం లాంటి ఉత్తమ పౌరసత్వ లక్షణాలు విద్యార్థుల్లో పెంపొందుతాయన్నారు. స్కౌటిజం ద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, ఏఎస్ఓసి లక్ష్మీకర్, హెచ్ డబ్ల్యు బి నిర్మల, స్కౌట్ మాస్టర్ లు నాగరాజ, గైడ్ కెప్టెన్లు సుజాత, గోవిందమ్మ, స్వర్ణలత, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మన్నూరు రూరల్ నూతన ఎస్సై, యస్.కుళాయప్ప



**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట, మన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా భాద్యతలు చేపట్టిన యస్.కుళాయప్ప , జిల్లా ఎస్పీ .వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన ఇన్స్పెక్టర్ తో మాట్లాడుతూ ఇన్స్పెక్టర్ కి కొన్ని సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడాలని, నేరాలను తగ్గించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండేలా ప్రజలకు సూచించాలని, సిబ్బందితో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, పోలీసు శాఖ యొక్క ప్రతిష్టను కాపాడాలని ఆదేశించారు.

# మానవత్వానికి నిలువుటద్దంలా హెల్పింగ్ మైండ్స్ సేవలు

**– ఎవరూలేని వారికి మేమున్నామంటూ భరోసా – హెల్పింగ్ మైండ్స్,చైతన్య సర్వీస్ సొసైటీలచే అనాధ వృద్ధుడికి అంత్యక్రియలు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కుల,మతాలకు అతీతంగా సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న స్వచ్ఛంద సేవా సంస్థలు.మదనపల్లి చైతన్య ఆశ్రమంలో నెల నుండి ఆశ్రయం పొందుతున్న వృద్ధుడు నేడు చనిపోవడంతో టూటౌన్ పోలీస్ శాఖ వారికి సమాచారం అందించి అతని అంత్యక్రియలు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో ఇస్లాం సాంప్రదాయ బద్దంగా ఖబరాస్తానులో నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.



ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవ స్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎవరూ లేని అనాధ వృద్ధులను అక్కున చేర్చుకుని వారి ఆలనా పాలన చూస్తున్న చైతన్య సర్వీస్ సొసైటీ సేవలు అమోఘమని కితాబునిచ్చారు.స్వచ్ఛంద సంస్థలు పరస్పర సహకారం మంచి సంకేతమన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు హనీఫ్,కిరణ్,చైతు,చరణ్,హర్ష,చైతన్య సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు ఏం.పి. ఆనందన్, చైతన్యసర్వీస్‌సొసైటీజనరల్‌సెక్రటరీ ఏ.కవిత రాణి,చైతన్య సర్వీస్ సొసైటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.వి.ఎస్ బాబు పాల్గొన్నారు.

# కనక రుద్రమ్మ తిరునాలలో 2000 మందికి అన్న ప్రసాద వితరణ

**పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ మల్లు సుబ్బనరసా రెడ్డి**

**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** కనక రుద్రమ్మ తిరుణాల యందు దాతల సహకారంతో పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడినటువంటి అన్నప్రసాద కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది. ఈ కార్యక్రమంలో దాదాపు 1800 నుంచి 2000 మంది వరకు పాల్గొని అన్నప్రసాదము స్వీకరించడం జరిగింది. సంఘ అధ్యక్షులు డాక్టర్ మల్లు సుబ్బనరసారెడ్డి మాట్లాడుతూదాతలసహకారముతో6వసారిఅన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉన్నదని ఈకార్యక్ర మం నందు దాదాపు 1800 మంది అన్న ప్రసాదము స్వీకరించడం జరిగినదని వారికిఅమ్మవారిఆశీస్సులుఎల్లవేళలాఉండాలనిదాతల సహకారము తోటి ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించే భాగ్యం మాకు, మాసంఘ సభ్యులకుకలగడంచాలాసంతోషంగాఉందనితెలిపారు. ఈకార్యక్రమమునందుకోశాధికారినరసింహులు,సభ్యులు ఆనంద్, శ్రీనివాసులు, వాలంటీర్లునాగార్జున,మురళి,గుణశేఖర్,తిరుపాల్,సాయి పాల్గొన్నారు.




# దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలి




**పీలేరు మేజర్‌న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలి అని పీలేరు మండల తహసీల్దార్ ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో వినతపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ జగనన్న కాలనీ మూడో లేఔట్లో ఏర్పాటు చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రజాసేవకుడు, దివంగత నేత డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి పార్టీలకతీతంగా ప్రజల మనసుల్లో నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి తన పాలనలో అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేశారు అని గుర్తు చేశారు. ముఖ్యంగా, ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా వేలాది మంది విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లు, ఇతర ఉన్నత విద్యావం తులుగా ఎదిగే అవకాశం పొందారు. అలాగే, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలకు లబ్ధి చేకూర్చాయి. ఆయన పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో మేలు జరిగింది అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని చేతులు లేకుండా చూస్తుంటే రాజశేఖర్ రెడ్డి అభిమానులుగా వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి ధ్వంసం అయిన విగ్రహం స్థానంలో వేరొక్క విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలని విన్నవించుకున్నారు. లేనిపక్షంలో, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ తరపున స్వయంగా విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అనుమతి మంజూరు చేయవలసిందిగా ఎమ్మార్వో కి విజ్ఞప్తిచేశారు. ఈఎన్.ఎస్.యూ.ఐఅన్నమయ్యజిల్లాఅధ్యక్షులు చీకటిపల్లిసాయిసంపత్‌కుమార్, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే యువశక్తి ఫౌండేషన్ లక్ష్యం

**– చదువు మానేసిన పిల్లల కొరకు ప్రత్యేక కార్యాచరణ – ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కలిచెట్ల రెడ్డిగణేష్**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పేద నిరుపేద కుటుం బాలలో విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే చదువును నిలిపివేసి వారి భవిష్యత్తును అంధకారంగా మార్చుకుంటున్న వారిని మార్చడం కోసం మార్పు కార్యక్రమానికి యువశక్తి ఫౌండేషన్ శ్రీకారం చుడుతోందని వ్యవస్థాపకులు కలిచెట్ల రెడ్డి గణేష్ తెలిపారు.ఇందుకుగాను వేసవి సెలవుల్లో ప్రత్యేక కార్యాచరణతో ప్రజల ముంగిటకు వెళ్ళనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయి నుండి డిగ్రీ వరకు చదువుతూ ఏదేని కారణాల చేత మధ్యలో చదువును ఆపివేసి డ్రాపౌట్లుగా మారిన విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి తిరిగి వారు విద్యాభ్యాసాన్ని కొనసాగించడానికి తాము కూడ బాధ్యత తీసుకుంటామని చెప్పారు.ఇందుకోసం యువశక్తి ఫౌండేషన్ సభ్యులను బృందాలుగా ఏర్పాటు చేసుకొని శివారు ప్రాంతాలు, కాలనీలు,గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి డ్రాపౌట్స్‌ను గుర్తించడం జరుగుతుందని వెల్లడించారు.అలాగే వారు తిరిగి చదువును కొనసాగిం చడానికి ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల యాజమాన్యాన్ని సంప్రదించి వారికి రాయితీతో అవకాశాలను అందించేందుకు ముందు ఉంటామన్నారు. పేదల కుటుంబాల పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్ది మంచి భవిష్యత్తుకు దారి చుపడమే మార్పు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు .కాగా ఇప్పటికే తల్లితండ్రులు లేని విద్యార్థులకు యువశక్తి ఫౌండేషన్ ద్వారా అండగా నిలిచి చదువుకోవడాని సహకారం అందించామని గుర్తుచేశారు. మరికొంత మందికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా పిల్లలు చదువుకొంటేనే వారి కుటుంబాల్లో ప్రగతి సాధ్యం అన్నారు.చదువుకోవడానికి ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై చైతన్య పరచడమే కాకుండా అవి వారికి అందించడానికి అండగా ఉంటామన్నారు.

# ఆర్ఐలైన భార్యభర్తలకు డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతి



బాలాజీ



అనీషాల

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పెద్దతిప్పసముద్రం,ములకలచెరువు మండలాల ఆర్.ఐలుగా పనిచేస్తున్న బాలాజీ, అనీషాలకు డిప్యూటీ తహసిల్దార్లుగా పదోన్నతి లభించింది.ఈ మేరకు గురువారం రెవెన్యూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బాలాజీ తంబళ్లపల్లి, బి.కొత్తకోట మండలాల ఆర్.ఐగాపనిచేశారు.ఉమ్మడిచిత్తూరు జిల్లాలో పలువరురెవెన్యూసిబ్బందికి ప్రమోషన్లు లభించాయి.అందులో భాగంగా వీరిద్దరికీ డిప్యూటీ తహసిల్దార్లుగా పదోన్నతి లభించింది.కాగా వీరిరువురూ భార్యాభర్తలు కావడం విశేషం.

# ఒంటిమిట్ట వాడలో ఉచిత వైద్య శిబిరం



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** రమాదేవి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో గురువారం ఒంటిమిట్ట వైసిపి నాయకుడు మేకపాటి. నందకిషోర్ రెడ్డి పర్యవేక్షణలో మండల కేంద్రమైన ఒంటిమిట్ట హరిజనవాడలో వైద్యులు ఉచిత శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. వైద్య శిబిరంలో వైద్యులు హరిజనవాడలో నివాసం ఉంటున్న ప్రజలకు షుగర్ ,బీపీ, మోకాళ్ల నొప్పులు, కంటి సమస్యలు తదితర వ్యాధులపై ఉచిత పరీక్షలు నిర్వహించి జ్వరము, మలేరియా, టైఫాయిడ్ , గ్యాస్ ట్రబుల్ సంబంధించిన వ్యాధులకు నాణ్యమైన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు ప్రజలతో మాట్లాడుతూ సీజన్లో వస్తున్న వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనిఎప్పటికప్పుడుక్రిమి సంహారక మందులను ఉపయోగించు కోవాలని తమఆరోగ్యాలనుకాపాడుకోవాలన్నారు. హరిజనవాడ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు.

# వెలుగు సంస్థకు నాలుగు మంచాలు వితరణ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వృద్ధాశ్రమానికి నాలుగు మంచాలు అందజేశారు. గురువారం స్వర్గీయ నాగరాజ గుప్తా మరియు సుందరమ్మల జ్ఞాపకార్థం వెలుగు ప్రత్యేక పాఠశాలకు మరియు వృద్ధాశ్రమానికి నాలుగు మంచాలను కళ్యాణ్ అందజేశారు. వెల్ విషర్స్ సెక్రటరీ గిరీష్ ద్వారా వెలుగు సెక్రటరీఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి భాగ్యలక్ష్మిలను మర్యాద పూర్వకంగా కలిసి మంచాలను వెలుగు సంస్థకు చేర్చారు. వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెల్ విషర్స్ గిరీష్,కళ్యాణ్‌లకుకృతజ్ఞతలుతెలియ జేశారు. వెలుగు సంస్థ అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని వారు వెల్లడించారు.వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,సోషల్ వర్కర్ యం.గీత,వార్డెన్ యం.స్వీటీ పాల్గొన్నారు.

# గృహ నిర్మాణానికి అదనంగా 50 వేలు

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ గ్రామ యోజన పథకం క్రింద మంజూరైన ఇళ్లకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు ప్రభుత్వం వారు ప్రస్తుతం ఇస్తున్న మొత్తానికి అదనంగా 50వేల రూపాయలు పెంచడం జరిగింది. ప్రస్తుతం ఇస్తున్న మొత్తం:180000 రూపాయలకు తోడు పెంచిన మొత్తం:50000 రూపాయలు రెండు కలిపి :230000 రూపాయలు అందించడం జరుగుతుందని అధికారులు తెలియజేశారు.కావున ఈ అవకాశాన్ని ఎస్సీ ఎస్టీ మరియు బీసీ లబ్ధిదారులందరూ ఉపయోగించుకుని వివిధ దశల్లో ఆగిపోయి ఉన్న తమ ఇళ్లను పూర్తి చేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. ఇప్పటికే పూర్తయిన ఇళ్లకు ఇది వర్తించదు అని వారు తెలిపారు.

# మిట్స్ కళాశాలలో మెడిటేషన్,యోగపై అవగాహన సదస్సు

– హాజరైన దత్తక్రియ యోగ ఇంటర్నేషనల్ సెంటర్ డైరెక్టర్ వెంకట కామేశ్వర రావు






**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు బి.టెక్ విద్యార్థులకు కళాశాల స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ (ఎస్ఏసీ) మరియు యోగ అండ్ మెడిటేషన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో గురువారం మెడిటేషన్ మరియు యోగ గురించి అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైసూరుకు చెందిన వెంకట కామేశ్వర రావు,డైరెక్టర్ డాక్టర్ శివ ప్రకాష్ ,ప్రిన్సిపాల్,దత్తక్రియ యోగ ఇంటర్నేషనల్ సెంటర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకట కామేశ్వర రావు మాట్లాడుతూ శాంతిగా ఉండాలని,మనకు ఏది మంచి ఏది చెడు అను నిర్ధారించుకుని శక్తి ఉండాలని, మనస్సును ఏకాగ్రతపై తీసుకురావడానికి మెడిటేషన్ అనేది చాలా అవసరం.తద్వారా మన శరీరం మరియు మనస్సు యవ్వనంగా ఉంటాయి.మనకు ఒత్తిడిని జయించే శక్తిమనకు వస్తుంది.కావున ప్రతి ఒక్కరు ప్రతిరోజు 20 నిమిషాలపాటు మెడిటేషన్ చేయాలన్నారు.ధ్యానం మనస్సుకు విశ్రాంతతనిస్తుందని,ధ్యానం ప్రభావం శరీరంపై స్పష్టంగా కనిపిస్తుందన్నారు.ధ్యానం మెదడుపై అనేక విధాలుగా ప్రభావాన్ని చూపుతుంది.ఇది ఒక వ్యక్తిని రిలాక్స్‌గా అయ్యేలా చేస్తుంది.రెగ్యులర్ మెడిటేషన్ వల్ల పెరిగిన రక్తపోటు నార్మల్‌గా మారుతుందని పరిశోధనలో వెల్లడైంది. హైబీపీ (హై బ్లడ్ ప్రెషర్)తో బాధపడే వారు ధ్యానం చేయడం ద్వారా ఉపశమనం పొందవచ్చు.దీంతోపాటు కోపం కూడా తగ్గుతుంది.భావోద్వేగాలు, భయం,కోపాన్ని నియంత్రించే ఒక భాగం మెదడులో ఉందని,ఒక వ్యక్తి ధ్యానం చేసినప్పుడు ఈ భాగం చురుగ్గా పనిచేస్తుందని, ఫలితంగా ఒత్తిడి,ఆందోళన తగ్గుతాయన్నారు.క్రమం తప్పకుండా చేయడం వల్ల ఒత్తిడిని నుంచి దూరమై ప్రశాతంగా ఉండేలా చేస్తుందన్నారు.ఈ కార్యకమంలో స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత,ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరం ,విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## విందు భోజనానికి హాజరైన మంత్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారంరాయచోటి పట్టణంలోని శ్రీరామ్ నగర్‌కు చెందిన అనగాని రామాంజిలు ఏపీఎస్పీడీసీఎల్ లైనమన్ ఆహ్వానం మేరకు ఆయన విందు భోజనానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా రామాంజులు మంత్రికి పూల బొకే అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన ఆర్జీలకు శరవేగంగా పరిష్కారం

– తహసిల్దార్ మహమ్మద్ అజారుద్దీన్ వెల్లడి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోట మండలానికి సంబంధించి రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను శరవేగంగా పరిష్కరించినట్లు తహసిల్దార్ తెలిపారు.గురువారం ఆయన తహసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలు పరిష్కరించడంలో వి.ఆర్.ఓలు మెరుగ్గా పనిచేశారని తెలిపారు.మండల రెవెన్యూ పరిధిలో మరికొన్ని అర్జీలను పరి ష్కరించాల్సి ఉందని వెల్లడించారు.అలాగే ముటేషన్లు పనిలో నిమగ్నమై ఉన్నామని,సెలవు దినాల్లో కూడా రెవెన్యూ అధికారులు పనులు చేస్తూ పెండింగ్ పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోజూనియర్‌అసిస్టెంట్ ఖలీద్, తదితరులు పాల్గొన్నారు.




## చమర్తిని ఘనంగా సన్మానించిన మందపల్లి తెలుగు తమ్ముళ్లు




**రాజంపేట,మేజర్ న్యూస్ :** గురువారం రాజంపేట టిడిపి పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ని కొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మందపల్లి గ్రామ తెలుగు తమ్ముళ్లు ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరం చమర్తికి ముఖ్యంగా గ్రామ సమస్యలు అన్నమయ్య డ్యాం ముంపుకు గురికావడంతో మందపల్లి గ్రామ అభివృద్ధికి ముఖ్యంగా ఇల్లు, నీరు, మరియు రహదారులు లాంటి మౌలిక వసతులు కల్పించాలని కోరడం జరిగినది. అనంతరం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వ సహకారంతో అన్ని విధాలా మందపల్లి గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని వారికి తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి రూరల్ మండల అధ్యక్షులు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు. కొండ శ్రీనివాసులు. మద్రి రమణయ్య. వెంకటరమణ. చంద్ర. విజయ్ కుమార్ రాజు. ప్రసాద్.పలువురు గ్రామ ప్రజలు తెలుగు తమ్ముళ్లు పాల్గొనడం జరిగినది.

## జాతీయ మిషన్ - వంట నూనెలు - నూనె గింజలు " అంశంపైన రైతులకు శిక్షణ కార్యక్రమం



**కేవిపల్లి మేజర్ న్యూస్ :** డివిజన్ స్థాయి రైతు శిక్షణ కార్యక్రమం పీలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో కె.వి పల్లి మండలం , పీలేరు మండలం రైతులకు "జాతీయ మిషన్ -వంట నూనెలు -నూనె గింజ లు " అంశం పైన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వై.వి రమణారావు వేరుశనగలో యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ప్రీ ఎమర్జన్స్ కలుపు మందు పెండిమితలిన్ వాడకం ,పూత దశలో జిప్సం వాడకం, మొక్కలు సాంద్రత ,వంటి అంశాలు వేరుశనగ పంటలో ప్రాధాన్యతను తెలియజేశారు. ఎరువుల వాడకం , భూసార పరీక్షల వలన ఉపయోగాలు తెలియజేశారు. కె.వి. పల్లిమండల వ్యవసాయ అధికారిని యు .శ్రావణి మాట్లాడుతూ పచ్చరొట్ట ఎరువుల ఉపయోగాలు తెలియజేశారు. పీలేరు మండల వ్యవసాయ అధికారిని ఓ.రమాదేవి మాట్లాడుతూ రైతు విశిష్ట సంఖ్య నమోదు ప్రాముఖ్యతను తెలియజేశారు. కరుణాకర్ రెడ్డి, టెక్నికల్ ఏ.ఓ మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాలలో ఉన్న ఎరువుల గురించి తెలియజేశారు , వ్యవసాయ శాఖలో ఉన్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.వి పల్లి , పీలేరు మండలం రైతులు. రైతు సేవ కేంద్రం సిబ్బంది జహీర్ ,ప్రవీణ్, అనిల్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో విద్యార్థులకు ఏకాగ్రత,మానసిక వికాసం

– మైసూర్ దత్తక్రియ యోగ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వెంకట కామేశ్వరరావు






**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మదనపల్లె,ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు దత్తక్రియ యోగ ఇంటర్నేషనల్ సెంటర్ మదనపల్లె ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో యోగ ఫర్ సక్సెస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకట కామేశ్వరరావు,డైరెక్టర్ దత్తక్రియ యోగ ఇంటర్నేషనల్ మైసూర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.అలాగే డాక్టర్ శివప్రకాష్,ప్రిన్సిపల్ దత్తక్రియ యోగ ఇంటర్నేషనల్,మైసూర్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంతోపాటు ఏకాగ్రత పెంచుకొని,విద్య,ఉద్యోగ,జీవన విజయాలను సులభంగా సాధించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సతీష్ బాబు,హుమ్యూనిటీస్ అండ్ సైన్స్ విభాగ్యపతి డాక్టర్ టి అమర్నాథ్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అరుణ్ కుమార్ రెడ్డి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, అధ్యాపకులు అశోక్ కుమార్,హేమలత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణంలో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రూ.50 నుండి 75 వేల వరకు అదనపు సాయం

– ఎంపిడిఓ హరినారాయణ వెల్లడి

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ఇళ్ల నిర్మాణంలో ఉన్నవారికి కూటమి ప్రభుత్వం రూ.50 వేల నుండి 75 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తుందని ఎంపిడిఓ హరి నారాయణ పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత ప్రభుత్వంలో వివిధ దశల్లో మిగిలిన హౌసింగ్ ప్రోగ్రాం ఇండ్లకు బీసీ,ఎస్సీ,ఎస్టీలకు ఆర్థిక సహాయం అదనంగా బీసీ,ఎస్సీలకు 50 వేల రూపాయలు,ఎస్టీలకు 75 రూపాయలు ఇవ్వనున్నారు.ములకలచెరువు మండలంలో బీసీ (290),ఎస్సీ(91),ఎస్టీ (8) వున్నారు.ఈ సదవకాశాన్ని లబ్దిదారులు ఉపయోగించుకోవాలని ములకలచెరువు ఎంపీడీవో హరి నారాయణ,హౌసింగ్ ఏఈ ఇండ్ల నిర్మాణంలో ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.



# పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసా

– పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ – రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన ఎల్ వో సి పత్రాలను మరియు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలందరూ ఆయనను దీవించాలన్నారు. ఈ సందర్భంగా పాకాల రవిచంద్ర 449034 రూపాయలు, పెద్దపుత్త అన్నయ్య 120389, రూపాయలు, పందిపోటు సుబ్బమ్మ 81757 రూపాయలు, గండిపల్లి ప్రభావతి 45600 రూపాయలు, కే లక్ష్మమ్మ 43972 రూపాయలు, మన చంద్రశేఖర్ 120430 రూపాయలు, సోమల రాజు 100191 రూపాయలు, నాన్నకు శివయ్య 38700 రూపాయలు, సయ్యద్ షేక్ కిరణ్ 43795 రూపాయలు, నర్రి మల్లికార్జున నాయుడు 43911 రూపాయలు, కొండవీటి వాసుదేవ నాయుడు 78513 రూపాయలు, బస్సు రెడ్డి మంజునాథ రెడ్డి 59883 రూపాయలు, రాగి నూతల మల్లికార్జున 80519 రూపాయలు, ఆర్ల మల్లికార్జున 20000 రూపాయలు, బి. రేవతి 61920 రూపాయలు, బి విజయ్ కుమార్ 75090 రూపాయలు, టి శ్రీనివాసులు 175000 రూపాయలు, సి రామదాసు నాయుడు 107205 రూపాయలు, ఎ. పార్వతమ్మ 259914 రూపాయలు, పి శ్రీనివాసులు రెడ్డి 250000 రూపాయలను ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

# వైద్య విద్యను భ్రష్టు పట్టించిన ఘనత జగన్ దే

– జగన్ నిర్లక్ష్యంతో 2500 సీట్లు కోల్పోయిన వైద్య విద్యార్థులు – పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో వైద్య విద్యను భ్రష్టు పట్టించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే సొంతమని, జగన్ నిర్లక్ష్యం వలన 2500 సీట్లు వైద్య విద్యార్థులు కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకులు పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. గురువారంరాజంపేట లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య విద్యను కూడా రెస్టు పట్టించిన జగన్మోహన్ రెడ్డి గారు.రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన అప్పుల రెడ్డి , రాష్ట్ర వైద్య విద్యను కూడా భ్రష్టు పట్టించారనీ. ఇప్పుడు మొసలి కన్నీరు కరుస్తున్నారన్నారు.మోదీ ప్రభుత్వం ఏపి కి 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, గ్రాంట్లు, రుణ రూపంలో రూ. 4900 కోట్లు ఇస్తే, చేతకాని సీఎం పులివెందులతో సహా, ఒక్క కాలేజీకి కావలసిన వసతులు పూర్తి చెయ్యలేదనీ, ఖర్చు పెట్టాల్సిన మొత్తం రూ. 8480 కోట్లలో కేవలం 15 శాతం మాత్రమే నాలుగేళ్లలో ఖర్చు చేసి మిగిలిన నిధులను దారి మళ్లించారనీ,దాని కారణంగా రాష్ట్రం 2500 సీట్లు మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే కుట్ర అర్థం అవుతుందనీ, 5 కాలేజీలలో అరకొర మౌలిక వసతులతో, కేవలం పేరు కోసం ఆర్భాటంగా తరగతులు ప్రారంభించారనీ, చదువు చెప్పడానికి అధ్యాపకులు లేరు. సేవలు అందించడానికి నర్సింగ్ పారామెడికల్ సిబ్బంది లేరు. బాలికలు ఉండడానికి వసతి భవనాలు లేవు. పులివెందుల కళాశాలకు ప్రజాధనం 300 కోట్లు ఖర్చు పెట్టుకున్న జగన్, మదనపల్లిలో 500 కోట్లకు గాను 30 కోట్లు కుడా పెట్టలేదనీ, నర్సీపట్నంకు కేవలం 2 శాతం నిధులు, పాలకొల్లు కాలేజీకి 0 శాతం నిధులు ఖర్చు పెట్టారన్నారు. అన్ని కాలేజీల పరిస్థితి ఇదే అని, గిరిజన ప్రాంతంలో పార్వతీపురం కాలేజీకి చిత్తశుద్ధి లేని గత ప్రభుత్వం టెండర్లనే పిలువలేదనీ, నిధులు ఖర్చు పెట్టకుండా, భవనాలు నిర్మించకుండా, బోధనసిబ్బందికి నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలేజీలు ఎలా ప్రారంభించాలి, ఎలా నాణ్యమైన వైద్యవిద్యను బోధించాలని ఆయన ప్రశ్నించారు.నాలుగేళ్లలో గుర్రం నాడా మాత్రం తెచ్చి, ఏడాదిలో గుర్రం ఎందుకు తేలేదని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు.మాజీ సీఎం చేతకానితనం ఇవాళ వైద్యవిద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు శాపంలా మారింది. మరి ముఖ్యంగా జీవో 108 తెచ్చి పేదలకు ప్రభుత్వ కళాశాలల్లో రూ.15000 లకు అందాల్సిన వైద్యవిద్యను రూ. 25 లక్షల దాకా పెంచిన పేదల వ్యతిరేకి పెత్తందారు జగన్ అన్నారు.ఏ కాలేజీ పురోగతి చూసినా ఏమున్నది గర్వకారణం, సమస్త కాలేజీలు పునాదులకే పరిమితం. ఇది గత ప్రభుత్వ నిర్వాకం అన్నారు. మదనపల్లి, ఆదోని, అమలాపురం, బాపట్ల, పెనుకొండ, పాలకొల్లు వైద్య కళాశాలల పురోగతి చూస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. వీటిలో వైద్యవిద్యను ఎలా చెప్పాలో లెవెన్మోహన్ రెడ్డి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ అధ్యక్షులు వివి రమణ పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా గృహాల లబ్ధిదారులకు ప్రభుత్వం ఆదనంగా ఆర్థిక సాయం



**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని పక్కా గృహాల నిర్మించుకోవడానికి లబ్ధిదారులు ఇండ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అదనంగా ఆర్థిక సాయం మంజూరు చేసిందని హౌసింగ్ డీఈ వెంకట సుబ్బరామయ్య తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 2365 పక్క గృహాలు మంజూరు కాగా అందులో 1119 గృహాలు పూర్తయ్యాయని మిగిలిన పక్క గృహాలు వివిద దశలో నిర్మాణం లో ఉన్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం అదనంగా ఆర్థిక సాయం అందించిన వారిలో ఎస్సీ లకు రు 50 వేలు ఎస్టీ లకు రు 75000 బీసీలకు రు 50 వేలు రూపాయలు చొప్పున గృహాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన అన్నారు. మొత్తం గృహాలు ఎస్సీలు 120 ఎస్టీలు 15 బీసీలు 282 గృహాలకు నిధులు అదనంగా మంజూరు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పక్క గృహాలు లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా. ఈవోపి ఆర్ డి పట్నాయక్. హౌసింగ్ ఏఈ.కే ఎన్ ఎం ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యత నిస్తోందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి నిర్వహించిన ప్రజాధర్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలు పరిష్కరించారు.



# ప్రధానమంత్రి ఆవాస్ యోజన...ఎన్టీఆర్ హౌసింగ్ గృహాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలి



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన... ఎన్టీఆర్ హౌసింగ్ గృహాలు ఇప్పటికే మంజూరు అయి ఉండి ఇప్పటి వరకు ప్రారంభించని వారు త్వరితగతిన ప్రారంభిం చినచో బిసి, ఎస్సి లకు 50 వేల రూపాయలు అదనంగా, అదేవిధంగా ఎస్టీలకు 75 వేల రూపాయలు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని పీలేరు గృహనిర్మాణ శాఖ ఇన్చార్జి డి ఈ రమణయ్య తెలిపారు. గురువారము స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి ఈ రమణయ్య మాట్లాడుతూ తప్పనిసరిగా లబ్ధిదారులు కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకొని సంబంధిత గ్రామ సచివాలయాల్లో గాని, గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో గాని సమర్పించాలని లబ్ధిదారులను కోరారు. మార్చి నెల ఆఖరి లోపల గృహాలను పూర్తి చేసే విధంగా గ్రామ సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచి, వారిని ఆదుకోవాలి

**కలకడ మేజర్‌న్యూస్ :** పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచి, వారిని ఆదుకోవాలని పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి , అసెంబ్లీలో తన గళాన్ని వినిపించడం హర్షణీయమని, కలకడ గ్రామ పంచాయతీ కార్మికులు, ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకంచేయడంజరిగింది. ఈ కార్యక్రమంలోమాజీకలకడసింగల్‌విండో అధ్యక్షులు శ్రీ పొత్తూరి ప్రభాకర నాయుడు శ్రీమతి ప్యారిజాన్‌జావాద్ అలీ ఖాన్ , కలకడ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ.దేవేంద్ర కలకడ గ్రామ టిడిపి నాయకులు కలకడ పంచాయతీ కార్మికులు పాల్గొనడం జరిగినది.



## కోర్టు ఆదేశాల ప్రకారం బిసి రైతులకు రహదారి ఇప్పించండి: సిఐటియు డిమాండ్



**రైల్వేకోడూరుమేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు మండలం ఓబనపల్లి కొత్తపల్లిలో బిసి రైతులు పొలాలకు పోకుండా గత పది సంవత్సరాలుగా అదే గ్రామ అగ్రవర్ణాలు, ఉన్నదారిన మూసివేసారని, కోర్టును ఆశ్రయించగా, దారిని చూపించమని, కోర్టు ఆదేశాలు ఇచ్చిందని, తక్షణం వారికి దారి చూపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. 130 సర్వే నెంబర్లు లో కొన్ని సంవత్సరాల క్రితం 20 లింకులు బండి జాడ ఉందని తెలిపారు. ప్రభుత్వ భూమి కూడా, ఉందని, కోర్టులో విచారణలో ఉండగా,అర్హతలేనిభూకబ్జాదారులకు,ఆన్లైన్‌చేసిఉన్నారని, వీటిపైనవిచారం జరిపి, బాధ్యులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.10 సంవత్సరాల పైగా ఎటువంటి పంటలు పెట్టుకోకుండా రాజకీయ కక్షలతో అగ్రవర్ణాల వారు,ఆటంకపరుస్తూ, ఉన్నదారిని మూసి వేశారన్నారు. కోడూరుమండల సర్వేరు తప్పుడు రిపోర్ట్ లతో బాధిత రైతులను మోసం చేస్తున్నాడని, ఇతనికి సరైనఅవగాహనలేదని,జిల్లాసర్వేలతో సర్వే చేసి అడ్డం వేసిన దారి తొలగించి ఏర్పాటుచేయాలనితాసిల్దార్‌నిడిమాండ్ చేశారు. వారికి న్యాయం జరగకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్, సుభాన్ బాధిత రైతులు పాల్గొన్నారు.

## చేపలకు వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతి



**పీలేరు మేజర్‌న్యూస్** : పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామం ఎగువ హరిజనవాడ కు చెందినఆరుమడకల సుబ్రహ్మణ్యం (55) వారి గ్రామం సమీపంలోని చింతలచెరువులో చేపలు పట్టడా నికి ఈ దినం వెళ్ళాడు ప్రమా దవశాత్తు నీటమునిగి కాళ్లకు వళ చుట్టుకుని నీటిలో మునిగిపోవడంతో స్థానికులు గుర్తించి కాపాడే ప్రయత్నం చేశారు. ఊపి రాడక చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈరోజు సాయంత్రం సుమారు నాలుగు గంటల 4బీ45 నిమిషాలకు ఈ సంఘటన జరిగినట్లు తెలుపుతున్నారు. కుటుంబ సభ్యులు హుటహాటిన స్థానిక పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## ఘనంగా శ్రీ సద్గురు హజరత్ దర్బార్ అలీషా వల్లి, శ్రీ రహమతుల్లా అలై బాబా,శ్రీ జలీల్ మస్తాన్ వల్లి బాబా గార్ల గంధం ఉత్సవాలు

**రామాపురం మేజర్ న్యూస్**: మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీ సమీపంలో వెలసిన శ్రీ సద్గురు సాయి దర్బార్ నగర్ లో వెలసిన శ్రీ సద్గురు హజరత్ దర్బార్ అలీషా వలి. శ్రీ రహమతుల్లా అలై బాబా శ్రీ జలీల్ మస్తాన్ వల్లి బాబా గార్ల గంధం ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గంధ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కుబడి ఉన్నవారు జెండాలకు గంధం పూసి ఇంటి వద్ద నుంచి భజ భజంత్రీలతో జెండాలను దర్గా వద్దకు తీసుకొని వచ్చి దర్గా వద్ద ఉన్న చెట్ల దగ్గర జెండాలు ఏర్పాటు చేశారు. ఈ జండా కార్యక్రమానికి ఉరుసు ఉత్సవాల నిర్వహకులు భక్తులు మహిళలు పాల్గొన్నారు. ఉత్సవాలను హిందూ ముస్లింలు కలసి ఉరుసు ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ప్రజలకు మహిళలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా తాగునీరు. పారిశుధ్యం. విద్యుత్ దీపాలు.ఎలాంటివి కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మీ ఊరుసు ఉత్సవాలకు లక్కిరెడ్డి పల్లి సీఐ కొండారెడ్డి రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి లు ఉరుసులో ఎలాంటి అసంఘటనలు జరగకుండా గట్టి ఏర్పాటు చేశారు.



# ఘనంగా మహిళ కవయిత్రి మాతృశ్రీ మొల్లమాంబ జయంతి

– అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వ నిర్ణయం శుభసూచకం – అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గోవింద రాజులు హర్షం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి ఐదురోజుల్లో అందరికీ అర్థమయ్యే విధంగా వచనకావ్యంగా రచించిన తొలి తెలుగు మహిళ కవయిత్రి శ్రీకుమ్మర్ల మొల్ల మాంబ అని అన్నమయ్య జిల్లా కుమ్మర శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు గోవింద రాజులు అన్నారు.బుధవారం స్థానిక సొసైటీ కాలనీలో మదనపల్లి డివిజన్ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు మహిళ కవయిత్రి శ్రీకుమ్మర్ల మొల్లమాంబ 585వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహిళ కవయిత్రి శ్రీకుమ్మర్ల మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తూ,మొల్లమాంబ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు గోవింద రాజులు మాట్లాడుతూ కవయిత్రి మొల్లమాంబ గొప్పతనాన్ని చాటి చెప్పారు.ఆమె కీర్తిని ప్రజల్లో మరింతగా చాటి చెప్పే విధంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిం చాలనే ఆదేశాలపై హర్షం వ్యక్తం చేశారు.కుమ్మరి కులంలోజన్మించిన మొల్లమాంబ,15వ శతాబ్దంలో రచించిన మొల్ల రామాయణం ఎంతో ప్రసిద్ధి చెందిందని ఆమె కీర్తిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కలసి రావాలని పిలుపునిచ్చారు. స్థానిక అమ్మ చెరువు మిట్ట నందు శాలివాహన సంఘం కోసం ప్రభుత్వం కేటాయించిన 1.18 సెంట్లు స్థలానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇందులో కమ్యూనిటీ భవనం, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్,సంక్షేమ హాస్టల్ తో జాతి అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంద న్నారు. మాజీ జడ్పిటిసి,సంఘం గౌరవ అధ్యక్షులు రంగప్ప మాట్లాడుతూ మహిళ కవయిత్రి శ్రీకుమ్మర్ల మొల్లమాంబ కీర్తిని చాటిచెప్పే విధంగా పట్టణంలో ఓ కూడలి ప్రాంతంలో విగ్రహం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని, ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారం అందించా లని కోరారు.సంఘానికి కేటాయించిన స్థలానికి గత పదేళ్లగా అనుమతులు పెండింగులో ఉన్నా యని,కూటమి ప్రభుత్వం రాష్ట్ర సచివాలయంలో పెండింగులో వున్న పనులకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగు లప్ప,రాష్ట్రప్రచారకార్యదర్శి సి.శ్రీనివాసులు, మద నపల్లి పట్టణ కమిటీ ప్రతినిధులు శంకర,కృష్ణ మూర్తి,వెంకటనారాయణ,భాస్కర్,రమేష్, మురళి, లోహిత్ సాయితోపాటు పలువురు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో జరిగే శత వార్షికోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయండి

– సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు పిలుపు



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ఈనెల 16వ తేదీ బి.కొత్తకోటలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ శతవార్షికోత్సవఉత్సవాలనుజయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు పిలుపునిచ్చారు.గురువారం ములకలచెరువులో ఏర్పాటు చేసిన విలేకరులతో వారు మాట్లాడుతూ ఈ శత వార్షికోత్సవాల కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ,సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పి.హరినాథ్ రెడ్డి,అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ గుజ్జుల ఈశ్వరయ్య,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఏ.రామా నాయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నంపెంచలయ్య తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారన్నారు.బి కొత్తకోట ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారం చేయడంలో ఎంతోమంది కార్యకర్తల త్యాగాలతో కొనసాగుతు న్నదని, ఇటు వంటి చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ శతవార్షికోత్సవ ఉత్సవాలను బి.కొత్తకోటలో నిర్వహించడంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ అన్నమయ్య జిల్లా సమితి విజ్ఞప్తి చేస్తున్నదని,ఈ సందర్భంగాజిల్లాలోనిప్రజాసమస్యలన్నిటిని ప్రస్తా వించి పరిష్కారానికై పోరాట మార్గాలను నిర్ణయిం చుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.కిష్టప్ప, తంబళ్ళపల్లి నియోజకవర్గ కార్యదర్శి మనోహర్ రెడ్డి,మొలకలచెరువుమండలకార్యదర్శి కే.అం జనప్ప,కార్యవర్గసభ్యులుయస్.బషీర్ ఖాన్,జీ. రఘునాథ్ ఎస్.తంబయ్య శెట్టి,రైతు సంఘం మండల కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు.

# హెూలీ పేరుతో హద్దులు దాటితే ఉపేక్షించం



– హెూలీ పండుగను బాధ్యతతో జరుపుకోవాలి
– జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు
– హెూలీ పండుగ పేరుతో సంబంధం లేని వ్యక్తులపై రంగులు చల్లినా ఆడవారితో అసభ్యకరంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటాం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** హెూలీ పండుగను సురక్షితంగా మరియు బాధ్యతతో ఆనందంగా జరుపుకోవాలి, ఎటువంటి గొడవలకు తావు లేకుండా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హద్దులు దాటితే మాత్రం ఉపేక్షించేది లేదని ఎవరి స్వేచ్ఛకు భంగం కలిగించకుండా హెూలీ పండుగ మీ కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జరుపు కోవాలని, హెూలీ పండుగ సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ంతా పోలీసులకు సహకరించాలని తెలిపారు. హెూలీ పండుగ పేరుతో ఎవరైనా ఇతరులపై బలవంతంగా రంగులు చల్లితే కఠిన చర్యలు తీసు కుంటామని, ముఖ్యంగా మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినా, వేధించినా చట్ట పరమైన చర్యలు తప్పవని, ఎవరైనా బలవంతంగా చందాలు వసూలు చేస్తే, వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చర్మానికి మరియు పర్యావరణానికి హానికరం కాని సహజ రంగులను ఉపయోగించా లన్నారు. నీటి బెలూన్లు, గాజు పొడి కలిపిన రంగులు వాడరాదన్నారు. ఇతరులపై బలవంతంగా రంగులు వేయకుండా, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాల న్నారు. ఎవరైనా ఎదుటి వ్యక్తుల అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం, శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచేయడం తీవ్ర నేరంగా పరిగణించబడు తుందన్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వారి మీద కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుంద న్నారు. ద్విచక్ర వాహనాలులేదాఇతరవాహనాలలోవీధుల్లో ఇతరు లకు ఇబ్బందులు కలిగించే విధంగా తిరగడం ,భారీశబ్దాలుచేయడం అనుమతిలేద న్నారు. సామాజిక మాధ్యమాలలో వదంతులు వ్యాప్తి చేస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటా మన్నారు. తప్పుడు సమాచారాన్ని పంపిన వారిమీద, షేర్ చేసిన వారి మీద చర్యలు ఉంటాయన్నారు.ఈ సూచనలను ప్రజలందరూ పాటించాలని, పండుగను ఆనందంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100/112 నెంబర్లకు డయల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

## వైభవంగా శ్రీ కనక రుద్రమ్మ తిరునాలు: హాజరైన ముక్కా వరలక్ష్మమ్మ



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో పుల్లంపేట మండలం, దేవరకొండ నందు జరిగిన శ్రీశ్రీశ్రీ కనక రుద్రమ్మ తిరునాల సందర్భంగా ఆలయ కమిటీ వారు,మండల నాయుకులు, గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు శ్రీ కనకరుద్రమ్మ మహొత్స వానికి కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ హాజరై కనకద్రమ్మ దర్శించుకొన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు ముక్కా వరలక్ష్మమ్మను ఘనంగా సన్మానించి, తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మమ్మ మాట్లాడుతూ అమ్మలగన్న అమ్మ, జగద్రక్షురాలైన శ్రీ కనక రుద్రమ్మ తిరునాళ్లలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే రైల్వేకోడూరు ఐదు మండలాల ప్రజలపై అమ్మవారి అనుగ్రహం నిరంతరం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మండలాలకు చెందిన ఎర్రగుంటకోట అనంతరాజుపేట రైల్వే కోడూరు చిట్వేలి పెనగలూరు లోనుంచి అమ్మను గన్న అమ్మ కనకదుర్గమ్మను దర్శించుకోవడానికి భక్తిశ్రద్ధలతో హాజరైనట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మని పరామర్శించిన బిజెపి నాయకులు గడ్డం చంగల్ రాజు, రామసుబ్బారెడ్డి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** ఢిల్లీలో కారు ప్రమాదంలో గాయపడిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ (బిజెపి వర్మ)ని పరామర్శించిన రైల్వే కోడూరు బిజెపి నాయకులు గడ్డం చంగల్ రాజు, పులపత్తూరి రామ సుబ్బారెడ్డి. కేంద్ర మంత్రివర్యులు త్వరితగతిన కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము అని మీడియాకు సమాచారం ఇవ్వడం జరిగినది.



## టి.బి నిర్మూలనే మన లక్ష్యం : డాక్టర్ కావ్య గంధ



**కలికిరి మేజర్‌న్యూస్ :** టీబీ వ్యాధిని నిర్మూలించడమే మన ముఖ్య లక్ష్యం అని కలికిరి మండలం మెడికుర్తి పిహెచ్‌సి వైద్యురాలు కావ్య గంధ, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, టిబి పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు గురువారం మండలం లోని నగిరిపల్లి లో నిర్వహిస్తున్న 104సేవలలో భాగంగా టిబి వ్యాధి పై ప్రజలకు మరియు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థుల కు అవగాహనా కార్యక్రమం టిబి వ్యాధి మాసోత్సవాలలో భాగంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ రెండు వారాలకు పైబడి దగ్గు ఉన్నా, దగ్గినపుడు గళ్ళ పడటం, గళ్ళలో రక్తం పడటం, రోజు సాయంత్రం జ్వరం రావడం, గస, ఆయాసం, నీరసం, ఆకలి లేక పోవుట, బరువు తగ్గడం, చాతిలో నొప్పి వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధి అయి ఉండవచ్చు అని అనుమాన పడి సమీపంలో ఉన్న ఆశాకార్యకర్త ను గాని ఆరోగ్య సిబ్బందిని గాని సంప్రదించి వ్యాధి నిర్ధారణ కొరకు గళ్ళ పరీక్షలు, నిర్వహించి నిర్ధారణ ఐతే చికిత్స పూర్తిగా ఉచితముగా ఆరు నెలలు మందులు డాట్స్ ద్వారా అందించబడునని ,టిబి ముక్త భారత్ ప్రధాన మంత్రి పోషణ అభియాన్‌లో భాగంగా అనుబంధ పోషణ కొరకు టి. బి. రోగులకు నెలకు రూ 1000/- వారి ఖాతా లో జమ చేయ బడునని మరియు రెండు, ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధి లేని సమాజం స్థాపిద్దాం అని పిలుపునిచ్చారు. అనంతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి కరీముల్లా మరియు ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ, టిబి పర్యవేక్షకులు నాగిరెడ్డి టిబి వ్యాధి యొక్క అవగాహన కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమము లో వైద్యులు కావ్యగంధ,ఆరోగ్యవిద్యాధికారి మహమ్మద్ రఫీ,టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి, హెచ్.ఎమ్. జయమ్మ, ఏ. ఎన్. ఎమ్. పార్వతి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## అతుకుబడి, గిరాయితిపై రైతులు తికమక

### పట్టించుకోని అధికారులు, రాజకీయ నాయకులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలో అతుకు బడి, గిరాయితి పై రైతులు పలు రకాల ఇకట్లకు గురవుతున్నారని రైతులు మండలంలో బహిరంగంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా స్థానిక రెవెన్యూ కార్యాలయాల్లో అతుకుబడి గిరాతీలు రిజిస్టర్లు కాక రైతులు పలు రకాల ఇక్కట్లకు గురవుతున్నా అటు రెవెన్యూ సిబ్బంది ఇటు రాజీకీయ నాయకులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. ముఖ్యంగా రైతులు దీని పట్ల ఏం చేయాలో అర్థం కాని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపి వెంటనే అతుకుబడి, గిరాయితి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓపెన్ హౌస్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు

### అవసరమైనప్పుడు పోలీస్ స్టేషన్లను ఆశ్రయించండి - అదనపు ఎస్పీ వెంకటాద్రి





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులు ఓపెన్ హౌస్ నిర్వహించారు. గురువారం ఉదయం 250 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో పోలీసులు వినియోగిస్తున్న వివిధ రకాల అత్యాధునిక ఆయుధాల గురించి, బాంబ్ డిస్పోజల్స్ పరికరాలు, సమాచార సాంకేతికత గురించి ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు నిష్ణాతులైన పోలీసు సిబ్బంది అవగాహన కల్పించారు. మొబైల్ అధిక వినియోగం వల్ల కలిగే అనర్ధాలు, సైబర్ క్రైమ్, మహిళల స్వీయ రక్షణ, శక్తి యాప్ గురించి, అవసరం అయితే వెంటనే పోలీస్ స్టేషన్లను ఆశ్రయించి సహాయం పొందాలని, డయల్ 100/112 గురించి,1098 నెంబర్ల గురించి అవగాహన, ఆనందంగా జీవించేందుకు అవలంభించాల్సిన విధానాలను గురించి అదనపు ఎస్పీ వెంకటాద్రి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు, తినుబండారాలు, మజ్జిగను జిల్లా పోలీస్ యంత్రాంగం వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, అడ్మిన్ వి.జె.రామకృష్ణ, ఆర్ఎస్ఐలు అమరనాథ్ రెడ్డి, రవి, పోలీసు సిబ్బంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి, స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి పీలేరు నుండి భారీగా తరలి వెల్లిన కార్యకర్తలు

**కేవిపల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలో నుండి శుక్రవారం పిఠాపురంలోజరగనున్న 12వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో పీలేరు నియోజకవర్గ 6 మండలాల నుండి గురువారం సాయంత్రం భారీగా తరలి వెళ్ళిన జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కార్యదర్శికలపరవి మాట్లాడుతూ శుక్రవారం జరగనున్న12వఆవిర్భావదినోత్సవం మహా సభజయప్రదంచేయాలనిఆయన కార్యకర్తలకుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమా నికి వాల్మీకిపురం నుండి రెడ్డప్ప ప్రభాకర్ కలికిరి నుండిజబ్బీర్, కెవిపల్లి నుంచి అశోక్, పీలేరు నుంచి నరేష్, ఆనంద అధ్య క్షతన నాయ కులు,కార్యకర్తలు15 టెంపుల్ ట్రావెల్స్, కార్లలో పీలేరు నుండి భారీగా తరలి వెళ్లారు.



## పరీక్షలలో ఒత్తిడిని జయిస్తే రాష్ట్రస్థాయి ర్యాంకులు సొంతం చేసుకోవచ్చు

### - సాయివిద్యానికేతన్ విద్యార్థులకు వక్తల సూచన





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని వక్తలు సూచించారు. గురువారం పట్టణంలోని నీరుగట్టువారిపల్లి నందు గల సాయి విద్యానికేతన్ హైస్కూల్ నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ కార్యక్రమానికి ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ శంకారపు స్వాతి,మోటివేషన్ స్పెషలిస్ట్ రామ్మూర్తి,బిఓబి అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహా సర్వేపల్లి,ప్రధాన కార్యదర్శి జయరాజులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ మోడెం శ్రీనివాసరావు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిపాటు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించి, ప్రశాంతంగా పరీక్షలను రాయాలన్నారు. పరీక్షలలో ప్రతి ప్రశ్నను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సరైన సమాధానాలు రాయాలన్నారు. పరీక్షలు రాసేందుకు చక్కటి ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. ప్రధాన సబ్జెక్టులతోపాటు లాంగ్వేజీలకు సమ ప్రాధాన్యతనివ్వాలన్నారు. గతంలో అత్యుత్తమ మార్కులు సాధించిన పాఠశాల పూర్వపు విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని మంచి మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి తద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం కరస్పాండెంట్ మోడెం శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందంచే విద్యాబోధనతో పక్కాప్రణాళికలతో విద్యాభ్యాసం చేసి 2025 పబ్లిక్ పరీక్షలకు అన్నివిధాలా సంసిద్ధమయ్యారన్నారు. అదేవిధంగా పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తమ ఆహ్వానం మేరకు హాల్ టికెట్లు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయచోటిలో జరిగిన సంఘటన చాలా బాధకరం

- రాయచోటి ప్రజల శ్రేయస్సు ముఖ్యం
- మత సామరస్యానికి ప్రతిక రాయచోటి
- అన్నదమ్ముల్లా కలిసి మెలసి మెలగాలి
- సోషియల్ మీడియాల్లో పుకార్లు, వదంతులు నమ్మవద్దు
- పట్టణంలో 144 సెక్షన్ తొలగింపు
- రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి






**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో గత వారంలో హింధు, ముస్లీంల మధ్య జరిగిన సంఘటన చాలా బాధకరమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కోన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని కలెక్టర్ ఛాంబర్ నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లతో కలిసి హిందూ ముస్లిం సోదరులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరు ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో కొంత మంది అల్లరి మూకల వల్ల ఈ సంఘటన జరిగిందన్నారు. పోలీసు, కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం రాయచోటి పట్టణంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం శాంతి భద్రతలకు విఘాతం కలిగించదన్నారు. రాయచోటి పట్టణ ప్రజలకు చేతులు జోడించివిజ్ఞప్తిచేస్తున్నాహిందు, ముస్లీంలు ఐకమత్యంగా అన్నదమ్ముల్లా కలిసి మెలసి ఉండాలన్నారు. 40 ఏళ్ల మా కుటుంబం శాంతి భద్రతల విషయంలో ఎన్నడూ రాజీ పడలేద న్నారు. సంఘటన జరిగిన వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ సంఘటనకు కారకులపై చర్యలు తీసుకోవాలని అమాయక ప్రజలను బలి చేయవద్దని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. రాయచోటి ప్రజలు ఐక్యతతో ఉన్నారని తెలిపారు. ఇరు వర్గాల మధ్య ప్రేమ అభిమానాలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం రాకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉన్న దని, దీని వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే 144 సెక్షన్ ఎత్తివేయాలని జిల్లా అధికారులను విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. అందుకు అధికారులు కూడా సానుకూలంగా స్పందించి 144 సెక్షన్ ఎత్తివేయడం జరిగిం దన్నారు. 40 సంవత్సరాలుగా రాయచోటిలో హిందు, ముస్లీంలు భాయి భాయి అంటూ జీవిస్తున్న తరుణంలో కొంత మంది అల్లరి మూకలు రాజకీయంగా ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని తెలిపారు. చట్టం ముందు అందరూ సమానం అని తప్పు చేసిన వారిని చట్టం కఠినంగా శిక్షిస్తుందన్నారు. అంతే కాకుండా సోషియల్ మీడియాలో వంగ్యాస్త్రాలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే ఎవ్వరిని ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా ఉండేందుకు రంజాన్ తర్వాత మరొక పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి హిందూ ముస్లింలు ఎల్లవేళలా కలిసి మెలిసి జీవించేందుకు తమ వంతు కృషి చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్ట ర్ శ్రీదర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరిన వైకాపా నేత బండి మనోహర్

– స్వాగతం పలికిన మంత్రులు నాదెండ్ల మనోహర్,కందుల దుర్గేష్





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు,నీరుగట్టువారిపల్లి చేనేత సంఘం నేత బండి మనోహర్ జనసేన పార్టీలో చేరారు.గురువారం కాకినాడలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో బండి మనోహర్ జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు.మదనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్,రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలోఈయన జనసేనలో చేరారు.మదనపల్లి నియోజకవర్గంలో బండి మనోహర్ కు ప్రత్యేకమైన అనుచర వర్గం ఉంది. బలమైన చేనేత వర్గానికి చెందిన ఈయనకు సిల్క్ టౌనుగా ప్రసిద్ధి చెందిన నీరుగట్టువారిపల్లిలో పెద్దఎత్తున కుల బలం ఉంది.మదనపల్లి రూరల్ మండలంలోని వైయస్సార్ కాలనీ గ్రామపంచాయతీ సర్పంచిగా ఈయన సోదరి బండి శశికళ గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందారు. వైయస్సార్సీపీలో ముఖ్య నాయకునిగా కొనసాగుతున్న బండి మనోహర్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంపైన నమ్మకం ఉంచి జనసేనలో చేరారు.జనసేన పార్టీ సిద్ధాంతాలు, యువతలో ఉన్న ఫాలోయింగ్ నచ్చి ఆ పార్టీలో చేరారు.పట్టుచీరల వ్యాపారవేత్త,రియల్ ఎస్టేట్ వ్యాపారి,లిక్కర్ వ్యాపారిగా గుర్తింపు తెచ్చుకున్నారు.మనోహర్ చేరికతో మదనపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలం పెరిగింది.ముఖ్యంగా గంగారపు రాందాస్ చౌదరికి అదనపు బలం చేకూరింది.జనసేన పార్టీలో చేరిన బండి మనోహర్ ను రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్,కందుల దుర్గేష్ కండువా కప్పి పార్టీలోకి ఘనంగా స్వాగతించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర పాల్గొన్నారు. ఈయన జనసేన పార్టీలో చేరిన సందర్భంగా మదనపల్లిలో ఆపార్టీ నాయకులు ఘనంగా సంబరాలు చేసుకుని హర్షం వ్యక్తం చేశారు.

# టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యని కలిసిన బోనాసి జాన్ బాబు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య,ఏపీ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఎండి అమరపూడి శేఖర్,అదేవిధంగా అమరావతి శాసనసభ ప్రాంగణంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాలను అన్నమయ్య జిల్లా టిడిపి క్రిస్టియన్ మైనార్టీ నాయకులు,గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. క్రైస్తవుల ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని,అలాగే ప్రభుత్వం చేయుచున్న క్రైస్తవులకు వివరించాలని సూచించా ర



న్నారు.బడ్జెట్లో క్రైస్తవులకు అధిక ప్రాధాన్యత కల్పించారని,క్షేత్రస్థాయిలో టిడిపి క్రైస్తవ అనుబంధ రాష్ట్రవిభాగ కమిటీలను త్వరలో వేయడం జరుగుతుందన్నారు.అలాగే క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్,డైరెక్టర్లను త్వరలో నియమిస్తామని,అలాగే బడ్జెట్లో క్రైస్తవులకు ఎరుషలేము యాత్ర తేదీలు ఖరారు చేస్తామని,ఆయా జిల్లా కలెక్టర్లకు క్రైస్తవ సమాధులు స్థలాన్ని కేటాయించాలని ఆదేశాలుచేశామని,ఏప్రిల్‌మాసంలో పాస్టర్లకు గౌరవేతనం మంజూరు చేస్తామని, అలాగే వచ్చే వారంలో క్రైస్తవ సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లకు అధికారంగా ఆదేశించామని వర్ల రామయ్య తెలియజేసినట్లుఆయన తెలిపారు. తెలుగు దేశంపార్టీ,ఎమ్మెల్యే షాజహాన్ బాషా క్రైస్తవుల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కొనియాడారు. కూటమి పాలనలో క్రిస్టియన్లకు మున్ముందు అన్ని మంచి రోజులేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు

# రైతుసేవ కేంద్రంను ప్రారంభించిన కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి



**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ :** గత 5 ఏళ్ల వైకాపా పాలనలో రైల్వే కోడూరు నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయిందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే రైల్వే కోడూరులో సంక్షేమం, అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ముక్కా రూపానంద రెడ్డి గారు తెలిపారు. ఈరోజు ఓబులవారి పల్లె మండలం, ముక్కవారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ముక్కా రూపానందరెడ్డి కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మాట్లాడుతూ , గత 5 ఏళు జగన్‌మోహన్ రెడ్డి ఆర్బీకే వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసాడని, ధాన్యం కొనుగోలుకు కూడా రైతులకు డబ్బులు సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి చేసాడని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కు ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన ఘనత రైతుబాంధవుడు చంద్రబాబుకే దక్కిందని అన్నారు. మే నెల తర్వాత సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద రైతన్నలకు ఏటా రూ. 20 వేల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దారు, ఎండిఓ పలుఅధికారులు మరియు సచివాలయం అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు



**పీలేరు మేజర్ న్యూస్ :** పద్మావతి నగర్ నందుగురువారంక్షయ వ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా పీలేరు క్షయ వ్యాధి నివారణఅధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ క్షయవ్యాధిలక్షణాలు ,రెండు వారాలు మించి దగ్గు ,ఆకలి లేకపోవడం ,బరువు తగ్గడం , గల్లా లో రక్తం పడటం వంటి లక్షణాలు టీబీ జబ్బుకు చిహ్నాలు. అలాగే ప్రతి క్షయ వ్యాధి రోగికి ప్రభుత్వం ద్వారా ప్రతి నెల వెయ్యి రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుంది అని వివరించారు. కావున పై తెలిపిన లక్షణాలు ఉన్న వారు దగ్గరలోని గల్లా పరీక్ష చేయించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలోటీబీ యూనిట్ పర్యవేక్షకులుపవన్‌కుమార్,తలపుల పర్య వేక్షకులు కుసుమ కుమారి, ఆరోగ్య కార్య కర్థలు విజయ,దానంజయమ్మ, వెంకట రత్నం,సోజన్య,ఆశకార్యకర్తలు,సునీత, సంధ్య,రాణెమ్మ,ధనలక్ష్మిరోగులు పాల్గొన్నారు.

# ఘనంగా మొల్ల జయంతి వేడుకలు



నందలూరు,మేజర్ న్యూస్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, గీత, రమణమ్మలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సంస్కృతంలో రచించిన రామాయణాన్ని తెలుగులో 871 పద్య, గద్యాల్లో తేలికైన మాటల్లో అందరికీ అర్థమయ్యే రీతిలో రచించి సాహితీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. 500 సంవత్సరాల క్రితం ఒక సాధారణ మహిళకవయిత్రిగా రామాయణం రచించడమే ఒక చరిత్ర అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, శిల్పి ఆనందాచారి, జీవి ప్రసాదరావు, రవిశంకర్ రెడ్డి, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, బోగా వెంకటసుబ్బయ్య, మస్తాన్, తులసీ స్వర్ణలత, జ్యోతి ప్రియ, విజయ కుమారి, ఆర్. వి. రమణమ్మ, గౌరీ, ప్రమీల రాహేల్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలలో ప్రగతి సాధించాలి

**– 15న జిల్లా వ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలి – పి4 మరియు వర్క్ ఫ్రం హెూం సర్వేలను పక్కాగా చేయాలి**

**– రెవిన్యూ, రీసర్వే గ్రామ సభలలో వచ్చిన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** గృహ నిర్మాణాలలో ప్రగతి సాధించాలని, ఈ నెల 15న జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి చెత్త రహిత జిల్లాను రూపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ నందలి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్వర్ణఆంధ్ర – స్వచ్ఛఆంధ్ర, పి4 సర్వే, గృహ నిర్మాణ ప్రగతి, జిల్లా జిడిపి పెంచడానికి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన, వర్క్ ఫ్రం హెూం సర్వే, ఇతర అంశాలపై జిల్లా అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, డిఎల్డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ డిఈలు, ఏఈలు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24 25 తేదీలలో విజయవాడలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల సమావేశం ఉందన్నారు. జిల్లాకు సంబంధించి ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను 20వ తేదీ లోగా పూర్తిచేయాలని సూచించారు. తద్వారా జిల్లా ప్రగతిని ముఖ్యమంత్రికి వివరించ గలుగుతామన్నారు. ప్రతి శాఖ వారికి నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈనెల 15న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా విస్తృతంగా పారిశుద్ధ కార్య క్రమాలను చేపట్టి జిల్లాను చెత్త రహితంగా రూపొందించడానికి కృషి చేయాలన్నారు. ఈ మాసం అంశం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రాబోయే కాలంలో దాని వాడకాన్ని నిషేధించేలా కూడా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని మున్సిపాలిటీలు, పంచాయితీలు, ఆసుపత్రులు, వ్యాపార సముదాయాలు, బహిరంగ ప్రదేశాలు, పర్యాటక ప్రాంతాలు, ఇతర ముఖ్య కూడళ్ళు, తోపుడు బండ్ల వ్యాపారులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యా వరణానికి మరియు మనుషులకు జరుగుతున్న నష్టాలను వివరించి వాడకాన్ని తగ్గించేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఆయా ప్రాంతాలలో పారిశుద్ధ కార్యక్రమాల ను నిర్వహించి చెత్తను చెదారాలను తొలగించాలని సూచించారు. ప్రభుత్వం యొక్క లక్ష్యం, ఉద్దేశాలను అర్థం చేసుకొని పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత, స్థిరమైన పద్ధతుల పాటింపు అంశాలలోతగు చర్యలు తీసు కోవాలని సూచించారు. 2029 నాటికి ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటిని ఏర్పరిచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా గత ప్రభుత్వ కాలంలో చేపట్టి ఇంకను పూర్తికాని ఎస్టీ, ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందజేసి ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఎస్టీలకు రూ.75వేలు, ఎస్సీ బీసీలకు రూ. 50వేలు చొప్పున అదనంగా ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇది పేదలందరికీ ఎంతో ఉపయోగకరం. ఈ విషయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరగా ఇల్లు పూర్తి చేసుకునేలా గృహ నిర్మాణ శాఖ డీఈ,ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీలు కృషి చేయాలని సూచించారు. పి4 మరియు వర్క్‌ఫ్రంహెూంసర్వేలను పక్కాగా చేయాలని సూచించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అందిన సమస్యలనునాణ్యతగా పరిష్కరించాలన్నారు. అదే విధంగా రెవిన్యూ, రీ సర్వే గ్రామసభలో వచ్చిన పిటిషన్లను కూడా ఈ నెల 19 లోగా నాణ్యతగా పరిష్కరించాలని చెప్పారు. ఓటర్ల నమోదులో భాగంగా ఫారం–7 లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రతి మండలంలో కంప్రెసెడ్ బయో గ్యాస్ మరియు విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కొరకు భూములు గుర్తించి నివేదిక పంపాలని కలెక్టర్‌పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్‌రాజేంద్రన్, డిఆర్ఓమధుసూదనరావు, వివిధశాఖల జిల్లాఅధికారులు,తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, డిఎల్డిఓలు, మున్సిపల్‌కమిషనర్లు,హౌసింగ్‌డిఈలు,ఏఈలు, పంచాయతీ సెక్రటరీలు,ఇంజనీరింగ్‌అసిస్టెంట్లుపాల్గొన్నారు.

## మదనపల్లె నియోజకవర్గం ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

**– వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గం ప్రజలకు హెూలీ మరియు కదిరి పౌర్ణమిని పురస్కరించుకొని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ రంగు, రంగుల హెూలీ ప్రజల జీవితాలలో వెలుగులునింపాలనిఆకాంక్షించారు. రాయలసీమ ప్రాంతంలో ప్రసిద్ధి ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి రాష్ట్రంలోనే కాకుండా కర్ణాటక,తమిళనాడు రాష్ట్రంలో ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి తిరుణాల ఎంతో ప్రసిద్ధి. కదిరి పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ హెూలీ పండుగ రాష్ట్ర ప్రజల కుటుంబాల్లో ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. సహజ రంగులతో పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రైతులు పాడి పంటలతో సస్యశ్యామలంగా వుండాలని,ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య పండగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## వీపిఆర్ కండ్రిక పిఎసిఎస్ అధ్యక్షులుగా డీకేఆర్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండలంలోని వీ పి ఆర్ కండ్రిక సొసైటీ అధ్యక్షులుగా డి కృష్ణంరాజును ఎన్నుకున్నట్లు తెలిసింది. ముఖ్యంగా ఎంతోకాలంగా ఈ పోస్టు ఖాళీగా ఉండటంతో ఎట్టకేలకు తెలుగదేశం పార్టీ వీరాభిమాని కృష్ణంరాజును ఎన్నుకున్నారు. ఈయనఆదినుండి తెలుగుదేశం పార్టీకి వెన్నంటి ఉండి పార్టీకి సేవలు అందించారు. ఆయన సేవలు గుర్తించి వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.